# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com    T/TG/2024/1225/9690/1229











ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 17 ఎడిటర్ : పాలగోని రాజేష్ సోమవారం 10 -02-2025 పేజీలు : 8 వెల : 4-00


# చంద్రబాబు అనూహ్య నిర్ణయం



**అమరావతి, సూర్యటుడే న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో చంద్రబాబు అప్రమత్తం అయ్యారు. ప్రజల మూడ్.. మద్దతు తో పాటుగా ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారో విశ్లేషణ చేస్తున్నారు. దీంతో.. ఏపీ పరిస్థితులను బేరీజు వేస్తున్న చంద్రబాబు.. కొత్త కార్యాచరణతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇందు కోసం మంత్రులు.. అధికారులతో కీలక భేటీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం పరంగా అమలు చేయాల్సిన యాక్షన్ ప్లాన్ ను ఖరారు చేయనున్నారు. ఈ భేటీ పాలనా పరంగా - రాజకీయంగా కీలకం కానుంది. కీలక సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (మంగళవారం) కీలక సమావేశం నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తోంది. భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ తొమ్మది నెలల కాలంలో సాధించిన పురోగతి పైన సమీక్ష చేయనున్నారు. ఢిల్లీ ఫలితాలతో ప్రజలు ప్రభుత్వాల నుంచి ఏం కోరుకుంటున్నారనే అంశం పైన చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. దీంతో.. పాలనా పరంగా తీసుకురావాల్సిన మార్పుల పైన ఫోకస్ చేసారు. అందులో భాగంగా కీలక దిశా నిర్దేశానికి సిద్దం అయ్యారు.


# వైఎస్ జగన్ ఇంటి వద్ద క్లూస్ టీమ్..

## అగ్ని ప్రమాద ఘటనపై విచారణ..

**అమరావతి, సూర్యటుడే న్యూస్**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ నివాసం సమీపంలో ఇటీవల అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇంటికి సమీపంలో ఒకే రోజు రెండు సార్లు మంటలు చెలరేగడం తీవ్ర కలకలం రేపింది. ఈ అగ్నిప్రమాద ఘటనపై వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి ఫిర్యాదు మేరకు జరిగిన ఘటనపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే శుక్రవారం రోజున అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు.

**వైటఎస్ జగన్ ఇంటి సమీపంలో అగ్ని ప్రమాదం**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ నివాసం సమీపంలోని గార్డెన్‌లో ఇటీవల అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇంటికి సమీపంలో ఒకే రోజు రెండు సార్లు మంటలు చెలరేగడం తీవ్ర కలకలం రేపింది. ఈ అగ్నిప్రమాద ఘటనపై వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి ఫిర్యాదు మేరకు జరిగిన ఘటనపై తాడేపల్లి





పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే శుక్రవారం రోజున అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పోలీసు ఉన్నతాధికారులు పరిశీలించారు. మరోవైపు ఫోరెన్సిక్ ప్రత్యేక బృందం, జిల్లా క్లూస్ టీమ్ కూడా రంగంలో దిగింది. అగ్ని ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాల కోసం జగన్ నివాసం వద్ద సీసీ కెమెరాల ఫుటేజ్‌ను కూడా క్లూస్ టీమ్ పరిశీలించనుంది. ఈ ఘటనపై గుంటూరు అర్బన్ ఎస్పీ సతీష్ కుమార్ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాసం అగ్ని ప్రమాదం ఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని చెప్పారు.

## కుటుంబ నియంత్రణ

# పాటిస్తే.. శిక్షిస్తారా?

- దక్షిణాది రాష్ట్రాల అవసరం ఉండదు
- ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విఘాతం
- పునర్విభజనలో రాష్ట్రాల్లో ఉన్న సీట్లను 50％
- పెంచాలి.. దీంతో అన్ని రాష్ట్రాల్లో పెరుగుతాయి
- ఒకే దేశం.. ఒకే ఎన్నికకు మేం అంగీకరించం
- ఈ విధానంతో స్థానిక సంస్థలుగా రాష్ట్రాలు
- ప్రధాని మోదీ అసలు ఉద్దేశం అదే
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్
- లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్




హైదరాబాద్, **సూర్యటుడే న్యూస్**

రాజ్యాంగపరమైన హక్కుల సాధనకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనాభా దామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రంలోని మోదీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని.. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి బిమారు రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని, దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మాతృభూమి ఎడిటర్, ఆహూతుల ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ.. కుటుంబ నియంత్రణను పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా?" అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాతబస్తీ దివాన్‌దేవిడిలో భారీ అగ్ని ప్రమాదం..



హైదరాబాద్:**సూర్యటుడే న్యూస్** పాతబస్తీ లో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ ( సమీపంలో దివాన్‌దేవిడి లో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు.

## బీఆర్ఎస్ తో స్నేహం చేయడమే

# ఆప్ ఓటమికి కారణం



- **కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు**
- **ఢిల్లీలో ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని వెల్లడి**
- **పార్టీ పిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదని స్పష్టీకరణ**

హైదరాబాద్, సూర్యటుడే న్యూస్

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లాంటి పార్టీతో స్నేహం చేయడం వల్లే ఢిల్లీలో ఆప్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ ఎప్పుడో కోల్పోయిందని, ఆ పార్టీ నేతలు ఓసారి గతంలోకి చూసుకుంటే బాగుంటుందని కడియం శ్రీహరి హితవు పలికారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులను చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు.

అప్పుడుఫిరాయింపులు ప్రోత్సహించి, ఇప్పుడు శుద్ధపూసల్లా మాట్లాడితే సరిపోతుందా? అని విమర్శించారు. మీరు చేస్తే సంసారం... మరొకరు చేస్తే వ్యభిచారమా? అని నిలదీశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టు విచారణలో ఉందని... దీనిపై ఎలాంటి తీర్పు వచ్చిన పాటిస్తానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఉప ఎన్నిక వస్తే ధైర్యంగా ఎదుర్కొంటానని అన్నారు.

# ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



**అమరావతి, సూర్యటుడే న్యూస్**ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీసమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఇక, ఫిబ్రవరి 28న 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరపాలని ప్రభుత్వం యోచిస్తోంది. బీఏసీ సమావేశం తర్వాత సభ ఎన్ని రోజులు జరిగే దానిపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో హాజరుకావాలని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సమిష్టి సహకారంతో ఆత్మకూరు అభివృద్ధికి కృషి

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రులు**



(నెల్లూరు ఆత్మకూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి నారాయణ, ఎండి ఫరూక్, సవిత, బిసి జనార్దన్ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత టిడ్కో హౌసింగ్ కాలనీలో ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల స్వామి వారి ఆలయ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. దీంతోపాటు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతన అతిథి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్అండ్బి అతిథి గృహాన్ని, బిసి గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతూ.. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో మంత్రులు పాలుపంచుకున్నారని తెలిపారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ పరిస్థితి అయోమయంగా మారినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమశిలను పరిశీలించి సోమశిల హైలెవల్ కాలువ పనులను, అప్రాన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. 2014కు ముందు తన హయాంలో మొదలుపెట్టి పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. అందరి సహకారంతోనే ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత మాట్లాడుతూ బడ్జెట్‌లో సిఎం చంద్రబాబునాయుడు బిసిలకు పెద్దపీట వేశారన్నారు. రహదారులు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. రహదారుల మరమ్మతులకు, అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్ల సముదాయాల్లో రామాలయాలను నిర్మించాలని ఆనం సంకల్పించడం గొప్ప విషయమన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు నియోజకవర్గం తరహాలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అభివద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కోరారు.

# విద్యార్థినిపై అత్యాచారం

**- ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్**

**-పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు**

**- పరారీలో ఇద్దరు**

(ఎన్‌టిఆర్ జిల్లా) : ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినిపై యువకుడు అత్యాచారం చేయడమే కాకుండా ఆమె నగ ఫొటోలు తీశారు. ఈ విషయం ఎవరికైనా చెప్తే వీటినిబహిర్గతం చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. గత నెలలో జరిగిన ఈ ఘటన బాధితురాలి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికంగా సంచలనం కలిగించింది. పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం%ొ% తిరువూరుకు చెందిన విద్యార్థిని పరిటాలలోని ఒక వసతి గృహంలో ఉంటూ బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. వసతి గృహం నుండి పరిటాల కళాశాలకు వెళ్తున్న ఆ విద్యార్థిని వెంట అదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ పడేవాడు. తనతో స్నేహం చేయాలంటూ చనువుగా ప్రవర్తిస్తూ ప్రేమలోకి దించాడు. విద్యార్థినికి మాయమాటలు చెప్పి రోజూ తన వెంట తీసుకెళ్లేవాడు. గత నెలలో హుస్సేన్ తన స్నేహితుడైన గాలి సైదా అలియాస్ సిద్ధూ గదికి ఆ విద్యార్థినిని తీసుకెళ్లాడు. అనంతరం ఆమెను గదిలో ఉంచి తాను బయటకు వెళ్లాడు. ఒంటరిగా ఉన్న ఆమెపై అదే అదునుగా సైదా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమె ఒంటిపై దుస్తులు లేకుండా ఫొటోలు తీసి ఎవరికైనా చెప్తే ఈ ఫొటోలు బహిర్గతం చేస్తానంటూ బెదిరించాడు. తనకు జరిగిన అన్యాయంపై ఆ విద్యార్థిని తల్లిదండ్రుల సహాయంతో కంచికచర్ల పోలీసులను ఆశ్రయించింది. తనపై అత్యాచారం చేసిన సైదా, తనను ప్రేమ పేరుతో మోసగించిన హుస్సేన్, వారిద్దరికీ సహాయం చేసిన చింతల ప్రభుదాస్‌లపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎసిపి తిలక్ మాట్లాడుతూ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన సైదాను అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ఇద్దరూ పరారీలో ఉన్నారని తెలిపారు. కేసు ప్రాథమిక దశలో ఉందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో మహిళ ఎసిపి లతాకుమారి, నందిగామ గ్రామీణ సిఐ చవాన్, ఎస్ఐ బి.రాజు పాల్గొన్నారు.

# తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్

**– కిరణ్ రాయల్ పై మహిళ సంచలన ఆరోపణలు**

**–మహిళతో కిరణ్ రాయల్ సన్నిహితంగా ఉన్న వీడియోలు వైరల్**

**– కిరణ్ రాయల్ ను పార్టీకి దూరంగా ఉంచిన జనసేన హైకమాండ్**




జనసేన నేత కిరణ్ రాయల్... ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సదరు మహిళ కిరణ్ రాయల్ పై తీవ్ర ఆరోపణలు కూడా చేసింది. ఈ నేపథ్యంలో, కిరణ్ రాయల్ ను జనసేన పార్టీ అధికారిక కార్యకలాపాలకు దూరంగా ఉంచింది. కాగా, కిరణ్ రాయల్ పోలీసులను ఆశ్రయించారు. తన ఫోన్ డేటాను తస్కరించి తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తిరుపతి అదనపు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అనంతరం కిరణ్ రాయల్ మాట్లాడుతూ, వైసీపీ నేతలు బెదిరింపులతో తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ తన సోషల్ మీడియా ఖాతాలతో దుష్ప్రచారం చేస్తున్న విషయాన్ని కూడా పోలీసులకు తెలియజేశానని వివరించారు. ఎప్పుడో పదేళ్ల కిందట సమసిపోయిన వ్యవహారాన్ని ఇప్పుడు తెరపైకి తెస్తున్నారని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని మండిపడ్డారు. దీనిపై కోర్టులో రిట్ పిటిషన్ వేయబోతున్నానని వెల్లడించారు. తన ఫోన్ కేసు హైకోర్టులో ఉందని వెల్లడించారు.

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

- ణిపూర్ లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం
- నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు
- నేడు ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బీరెన్ సింగ్
- సాయంత్రానికి రాజీనామా




కొన్నేళ్లుగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాను కలిసి రాజీనామా పత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల సమయంలో బీరెన్ సింగ్ రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజీనామా నేపథ్యంలో బీరెన్ సింగ్ మాట్లాడుతూ... మణిపూర్ ప్రజలకు సీఎంగా వ్యవహరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మణిపూర్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. మణిపూర్ లో కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిందని, ఇకపై కూడా అభివృద్ధి పనులు ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. మణిపూర్ లో నాయకత్వ మార్పు తథ్యమని కొన్నిరోజు లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఇవాళ ఉదయం బీరెన్ సింగ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ప్రధాన వ్యూహకర్త అమిత్ షాలను కలిశారు. సాయంత్రానికి బీరెన్ సింగ్ రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 మే నెలలో మణిపూర్ లో జాతుల మధ్య వైరం భగ్గుమంది. తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరిగింది. ఇటీవల నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఇది జరిగిన కొన్ని రోజులకే నితీశ్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ కూడా మణిపూర్ బీజేపీ సర్కారుకు కటీఫ్ చెప్పింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60. ప్రస్తుతం బీజేపీ బలం 37. మరో ఎనిమిది మంది ఇతర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకు మద్దతుగా ఉన్నారు

# దండకారణ్యంలో ఆగని నెత్తుటేర్లు



బీజాపూర్ అడవుల్లో పోలీసు కాల్పులు31 మంది మావోయిస్టులు మృతి
ఎదురుకాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించారని అధికారుల ప్రకటన
చత్తీస్ఘడ్‌లో రెండవ భారీ ఎన్‌కౌంటర్

దండకారణ్యంలో తుపాకులు మోగుతూనే ఉన్నాయి. నెత్తుటి ఏరులు పారుతూనే ఉన్నాయి. పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆదివారం నాడు 31 మంది మావోయిస్టులు మరణించారు. ఎదురు కాల్పుల సంఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మృతి చెందారని బస్తర్ ఐజి ప్రకటించారు. 2026 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామన్న కేంద్రహెూంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన అనంతరం భద్రత దళాలు మరింత ఉధృతంగా కార్యకలాపాలు చేపట్టినట్లు చెబుతున్నారు.

: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, నారాయణపూర్‌లను ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులోని ఇంద్రావతి జాతీయ ఉద్యానవన ప్రాంతంలో పోలీసులు ఆదివారం ఉదయం జరిపిన కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో భారీ ఎన్‌కౌంటర్. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందారని,మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాని బస్తర్ ఐజి సుందర్‌లాల్ ప్రకటించారు.

300 మంది పోలీసులు

ఈ సంఘటనలో దాదాపుగా 300 మంది పోలీసులు పాల్గన్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్–మహారాష్ట్ర సరిహద్దు నేషనల్ పార్క్ కీకారణ్యంలో ఈ సంఘటనలో జరిగింది. ఆ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో డిఆర్జీ, ఎస్‌టిఎఫ్ బస్తర్ ఫైటర్స్ దళాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు అధికారులు తెలిపారు. తెల్లవారు జామునుండే ఈ గాలింపుచర్యలు మొదలయ్యాయని, ఆ సమయంలోనే మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని, దీనికి భద్రతాదళాలు ప్రతిస్పందించాయని వారు చెబుతున్నారు. అనంతరం జరిపిన గాలింపులో 31 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తేలిందని, మృత దేహాలను కూడా స్వాధీనం చేసుకున్నామని బస్తర్ ఐజి సుందర్‌లాల్ చెప్పారు. మావోయిస్టుల కాల్పుల్లో డిఆర్‌డి హెచ్‌సి నరేష్ ధ్రువ్, ఎస్‌టిఎఫ్ కానిస్టేబుల్ వాసిత్ రౌటే మృతి చెందారని, డిఆర్‌జీ కానిస్టేబుల్ జగ్గు కల్ము, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ గులాబ్ మాండవి గాయపడ్డారని ఆయన తెలిపారు. ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో నేషనల్ పార్క్ ఇంద్రావతి కమిటీ తోపాటు తెలంగాణ మావోయిస్టు పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఏడాది జనవరి నుండిఇప్పటివరకు 76 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి జరిగిన పలు సంఘటనల్లో 219 మంది మావోయస్టులు మరణించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# నాక్ లంచం కుంభకోణంలో యుజిసి చైర్మన్ రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ




న్యూఢిల్లీ : నాక్ గ్రేడ్ కోసం లంచం కుంభకోణాన్ని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ ప్రకటన విడుదల చేశారు. అనుకూల గ్రేడ్‌ల కోసం లంచం ఇవ్వడం, తీసుకోవడం దారుణమైనదని పేర్కొన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ పాలనలో పెంచి పోషించిన అవినీతి వ్యవస్థ ప్రత్యక్ష ఫలితమే ఈ ఉదంతమని పేర్కొన్నారు. అర్హత లేని పార్టీ విధేయులు ఉన్నత విద్యా సంస్థల్లో కీలకమైన స్థానాల్లో చొరబడ్డారని, సంస్థలను మోసం, పక్షపాత కేంద్రాలుగా మారుస్తున్నారని విమర్శించారు.
'ప్రొఫెసర్ రాజీవ్ సిజారియా లంచం కేసులో పట్టుబడిన ప్రొఫెసర్ మాత్రమే కాదు. ఆయన ఆర్ఎస్ఎస్, ఎబివిపి వ్యక్తి. ప్రస్తుత యుజిసి ఛైర్మన్, మాజీ జెఎన్‌యు వైస్ ఛాన్సలర్ మామిడాల జగదీష్ కుమార్ ఆయనను నియమించారు. సిజారియా తొలుత కిర్లోస్కర్ జనరేటర్లకు సేల్స్‌మ్యాన్‌గా పనిచేశారు. ఆ తరువాత ప్రైవేట్ బిజినెస్ స్కూల్స్‌లో చేరారు. 2020లో మామిడాల జగదీష్ కుమార్ ఆయనను జెఎన్‌యులో ఫ్యాకల్టీ సభ్యుడిగా నియమించారు. 2023 నాటికి ప్రస్తుత విసి శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ ఆధ్వర్యంలో డీన్ పదవికి ఎదిగారు. విద్యాపరమైన ప్రతిభ ఆధారంగా కాకుండా రాజకీయ ప్రోత్సాహం ఆధారంగా ఎదిగారు. 2016లో ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఎబివిపి అధ్యక్షులుగా కూడా ఆయన ఉన్నారు. మామిడాల జగదీష్ కుమార్ సిజారియాకు జెఎన్‌యులో పదోన్నతి కల్పించడమే కాకుండా బిహెచ్‌యు కోర్టు, ఎఐసిటిఇ సలహా కమిటీ, నీట్, ఐఐఇఎస్‌టి శిబ్‌పూర్, ముఖ్యంగా నాక్‌లో కూడా పదవులు ఇచ్చారు. ఇప్పుడు అవినీతికి పాల్పడుతూ సిజారియా పట్టుబడ్డాడు. ఆర్ఎస్ఎస్, ఎబివిపి విద్యా సంస్థల్లో చొరబడటంతోపాటు అక్రమాలకు పాల్పడడాన్ని ఈ కేసు రుజువు చేస్తుంది. వాటిని మెరుగుపరచడానికి కాకుండా వాటిని అవినీతి, సైద్ధాంతిక నియంత్రణ కేంద్రాలుగా మార్చడానికి ఆర్ఎస్ఎస్, ఎబివిపి ప్రయత్నించాయని విమర్శించారు.నాక్, యుజిసి అధిపతిగా ఉన్న మామిడాల జగదీష్ కుమార్ ఈ కుంభకోణానికి పూర్తి బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ పాలనలో అదుపు లేకుండా పనిచేస్తున్న ఈ లంచం నెట్‌వర్క్‌లో పాల్గన్న ఇతరులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నాక్ అక్రిడిటేషన్ ప్రక్రియపై వెంటనే దర్యాప్తు చేయాలని, అవినీతి అధికారులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక అవినీతి ప్రొఫెసర్ కేసు కాదని, ఇది భారతదేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిన ఒక క్రమబద్ధమైన స్కామ్ అని పేర్కొన్నారు. 'సంస్థలు అనుకూలమైన అక్రిడిటేషన్ రేటింగ్‌లను కొనుగోలు చేయగలిగితే, విద్యార్థులు మోసపోతున్నారని, విద్యా ప్రమాణాలను తారుమారు చేస్తున్నారని, ప్రజల

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 10 ఫిబ్రవరి 2025

# కాంగ్రెస్ పాలన అంటేనే ..దోచుకోవాలి.. దాచుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపణ
- కాంగ్రెస్ కు ఓటు వేసి ఇబ్బంది పడుతున్న ప్రజలు
- ప్రజా సమస్యల పైన నిలదీయండి సీఎం రిలీఫ్ ఫండ్ నిర్వీర్యం
- ప్రజా సమస్యలపై అవగాహన లేని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- యాచారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- కర్నాటి రమేష్ గౌడ్, పాచ్చ భాష, రాజేందర్ రెడ్డి , మాది జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 09):. కాంగ్రెస్ పాలనలో దాచుకోవాలి.. దోచుకోవాలి అని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, పాచ్చ భాష అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం.. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సుమారు 14 నెలలు అధికారం పూర్తి చేసుకుంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలని ఇప్పటికీ నెరవేర్చలేకపోయిందని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజలకు 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ కు ఓటు వేసి ఇబ్రహీంపట్నం ప్రజలందరూ బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని వాపోయారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో, ఇటుక బట్టి, మున్సిపాలిటీలలో బిల్డింగ్ లలో కమిషన్లకే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకి దక్కడం లేదని ఘాటుగా విమర్శించారు.



పేద ప్రజలందరికీ అవసరమయ్యే సంక్షేమ పథకాలను వదిలేసి పనికిమాలిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని విమర్శించారు. సుమారు 15 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రస్తుత ఎమ్మెల్యే రంగారెడ్డి కి అభివృద్ధిపై అవగాహన లేదన్నారు. ఫార్మా రైతులకు భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదా ఫార్మాసిటీ రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీతక్క, బట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎమ్మెల్సీ మల్లన్న, ఎమ్మెల్యే రంగారెడ్డి ఫార్మాసిటీని రద్దు చేస్తామని వాగ్దానం ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఫార్మా రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందన్నారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని సూచించారు. యాచారంలో ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు మెజార్టీక కైవాసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లేనియెడల ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. అరచేతిలో అద్దం పెట్టి వైకుంఠను చూపుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసిన పథకాలు అందించామని తెలిపారు. ప్రతి ఇంటికి ఏదోరకంగా కార్యకర్తలు సేవ చేశారని గుర్తు చేశారు. అందుకని ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి కెసిఆర్ పథకాలు చెప్పుకుంటూ, కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ఎండగట్టాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, కారింగు యాదయ్య, మాజీ సర్పంచులు బండి మీద కృష్ణ, జగదీష్ నాయక్, వర్త్యావత్ రాజు నాయక్, హబిబ్ ద్దు న్, నేనావత్ శంకర్ నాయక్, చిక్కుడు గుండాలు, మద్దెల శశికళ, మక్కపల్లి స్వరూప, ఆడాల గణేష్, లిక్కి నర్సింహారెడ్డి, బొల్లంపల్లి వెంకటేష్, కొల్లం అనంతరెడ్డి, కాజు మహమ్మద్, మాజీ ఉపసర్పంచ్ బీమ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం

-విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం:బి.ఆర్.ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 9):
యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని బి.ఆర్.ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్అన్నారు.కేశంపేట మండలం పరిధిలోని కొండరెడ్డిపల్లి గ్రామ యువకులు నల్గొండ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపికైన కొండారెడ్డిపల్లి యువకులు కె. అరుణ్ తేజ్, పి .చరణ్,యస్. జస్వంత్,యన్. నందు లను బి.ఆర్.ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ వారిని అభినందించి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె లింగం, కంచుకోట దశరత్, కానం ఉదయ్ గౌడ్, పల్లె భాస్కర్ ,మాధవ్, శ్రీశైలం యాదవ్, సురేష్ యాదవ్,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రిక విడుదల

### - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 9):
కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి, పోమల్ పల్లి గ్రామాల మధ్యలో గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్, త్రిప్పిశెట్టి సుదర్శన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పోమాలపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి , బండ మల్లేష్, నాయకులు శ్రీనివాసరావు,గుబ్బ అశోక్ ,శ్యామ్ కుమార్, మల్లేష్ గౌడ్, కానం నర్సింలు గౌడ్ ,వీరమల్ల అనిల్ కుమార్ , ఏర్పుల లింగం , కుమ్మరి కరుణాకర్ , వట్టెల లింగం , సూరం శ్రీనివాస్ , మావిళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి కృషి

-ఎమ్మెల్యే రంగారెడ్డి, డిసి సి బి కొత్త కురుమ సత్తయ్య
-రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
-అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను వదలం
-77.50 లక్షలతో ఎరువుల గోదాం భవనం ప్రారంభం
ప్రవారి గోడ నిర్మాణానికి 25 లక్షలు నిధులు కోరిన పిఎసిఎస్ రాజేందర్ రెడ్డి



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 09):. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అనంతరం.. యాచారం ప్రాథమిక సహకార సంఘం బ్యాంక్ , 77. 50 లక్షల నాబార్డ్ నిధులతో ఎరువుల భవనాన్ని నిర్మించారు. ఆ భవనాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, డి సి సి బి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యేను 25 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరగా, ఎమ్మెల్యే స్పందించారు. డి సి సి బి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఫార్మా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. ఫార్మాసిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేశారు. ఫార్మా రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూముల సేకరణలో రైతులను మోసం చేసి, వారు అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు, వారిని ఎవ్వరిని వదిలిపెట్ట బోమని సవాలు విసిరారు. రైతులకు అన్యాయం చేసింది టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. ఫార్మా రైతులకు అండగా ఉంటాం. భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలను బాధ్యతాయుతంగా అమలు చేస్తుందన్నారు.

ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి అందుతాయని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలన్నారు. ప్రస్తుతం అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కా రింగు యాదయ్య, డైరెక్టర్లు కొండ మధుకర్ రెడ్డి, పాచ్చ భాష, గురిగే ఐలయ్య, లక్ష్మయ్య, మాధవి, కొండపురం కలమ్మ, మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, సీఈవో నాగరాజు, క్యాషియర్ మహేష్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లా కంటి శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పండుగల సాయన్న విగ్రహావిష్కరణ

### విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 9):
బడుగు బలహీన వర్గాల కోసమే పోరాటం చేసి, ధైర్యంగా పెత్తందారులను ఎదుర్కొని , వారి దగ్గర దోచి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పోరాటయోధుడు ముదిరాజ్ పండుగ సాయన్న అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహల్ ఎలికట్టలో ఈరోజు ముదిరాజ్ పోరాట యోధుడు, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న, సామాజికవేత్త సంఘసంస్కర్త, విద్యా ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు షాద్ నగర్ పట్టణంలో జ్యోతి ప్రజ్వలన గావించి అక్కడి నుండి బైకులపై ర్యాలీగా బయలుదేరి మహల్ ఎలికట్టకు చేరుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులతో పాటు, ఆరు మండలాల ముదిరాజు సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం ముఖ్య నాయకులు, తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు విగ్రహాలను ఆవిష్కరింపజేసి పూలమాలలు వేసి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..
75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర చరిత్రలో మహానుభావులు, నిస్వార్థ నాయకులు అయినటువంటి మహాత్మా గాంధీ మోతిలాల్ నెహ్రూ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ బాలగంగాధర్ తిలక్ సుభాష్ చంద్రబోస్, విభిన్న కులాలు విభిన్న మతాలు విభిన్న వర్గాలు విభిన్న భాషలకు నిలయమైనటువంటి భారతదేశంలోని ప్రతి మనిషికి స్వేచ్ఛ సమానత్వం సామాజికంగా ఆర్థికంగా ఉపాధిపరంగా ఉద్యోగపరంగా రాజకీయపరంగా ఎదగాలని సదుద్దేశంతో అత్యంత సరళంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పిస్తే కొందరు స్వార్థ రాజకీయ నాయకుల దుర్బుద్ధి ప్రమేయంగా పోరాటాలు ఏర్పడుతున్నాయని, అలా పోరాటాల ఫలితంగా బడుగు బలహీన వర్గాల కోసం పెత్తందారులపై ధైర్యంగా పోరాడి బీద బిక్కి బడుగు బలహీన వర్గాలకు తనకున్నదంతా పంచిపెట్టిన త్యాగమూర్తి పోరాటయోధుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ , గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి వెంకటేష్, అందే బాబయ్య, మంగ వెంకటేష్ అంచె రాములు, శ్రీధర్ వర్మ ముదిరాజ్, పూజారి, లతోపాటు మహల్ ఎలికట్ట ముదిరాజ్ నాయకులు, నియోజకవర్గ ఆరు మండలాల ముదిరాజ్ అధ్యక్షులు, తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు, మహల్ ఎలికట్ట ముదిరాజు ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డోలాలంకరణ వేడుకల్లో మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 9
అదిబట్ల మున్సిపాలిటి మంగళ్ పల్లి ఆదిత్య కన్వెన్షన్ హాలో జరిగిన సాయబ్ గూడ గ్రామానికి చెందిన పోతరాజు శ్రావణి (సోని) వినోద్ గౌడ్ దంపతుల కొడుకు డోలాలంకరణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ పాల్గోని చిన్నారి ని ఆశీర్వదించారు. బందు మిత్రులు గౌని శేషి కాంత్ గౌడ్, పల్లె. సతీష్ గౌడ్,బుడిగే అనిల్ గౌడ్, కొత్త వెంకటేష్ గౌడ్ , నందగిరి దీక్షిత్ (లింగం) గౌడ్, నంద గిరి సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది



చండూర్ ఫిబ్రవరి 9 (సూర్య టుడే): చండూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు తాజా మాజీ కౌన్సిలర్, డిసిసిబి జిల్లా డైరెక్టర్, చండూరు మండల రైతు సేవ సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ - వెంకన్న శనివారం రోజు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ భవానీ శంకర్ ఆలయంలో శివ స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 10 ఫిబ్రవరి 2025



# అందానికే అసూయ పుట్టేలా.. జాన్వీ వయ్యారాలు..!

మత్తెక్కించే కళ్ళతో మెస్మరైజ్ చేస్తున్న ఈ భామ రీసెంట్‌గా తెలుగులో ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటించి మెప్పించింది. ఈ సినిమాతోనే ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయింది. ఇక ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల పరంగా భారీగా వసూలు చేసింది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన " మూవీలో నటిస్తోంది.ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే జాన్వీ.. తన లేటెస్ట్ ఫోటోలు, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. తాజాగా జాన్వీ కపూర్ ఇన్‌స్టాలో వైట్ శారీ కట్టుకున్న కొన్ని ఫోటోలు పెట్టింది. వాటికి "సుందరి తన సహజ ఆవాసంలో" అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి.

జాన్వీ 'పరమ్ సుందరి'అనే మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్నారు.

# విష్వక్సేన్ భలే రిప్లయ్ ఇచ్చాడు

విష్వక్సేన్ ప్రధాన పాత్రలో లైలా చిత్రం నేడు హైదరాబాదులో ప్రీ రిలీజ్ ఈవెంట్

ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవివిష్వక్సేన్ ప్రధాన పాత్రలో రూపుదిద్దుకున్న చిత్రం లైలా. రామ్ నారాయణ్ దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ నేడు హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఫంక్షన్లకు వచ్చినప్పుడు ఎంతో ఎనర్జీ లభిస్తుందని తెలిపారు. "మొన్న ఓ కార్యక్రమంలో అడిగిన ప్రశ్నకు విష్వక్సేన్ భలే సమాధానం చెప్పాడు. మీరు బాలకృష్ణ కాంపౌండ్ కదా... మరి చిరంజీవి వైపు వచ్చారేంటి అని ప్రశ్నిస్తే... మా ఇంటికి కాంపౌండ్ ఉంది కానీ ఫిలిం ఇండస్ట్రీకి కాంపౌడ్ లేదు అని చక్కగా బదులిచ్చాడు. అందుకు విష్వక్సేన్ ను అభినందిస్తున్నాను. మనుషులన్నాక వేరే వాళ్లపై అభిమానం, ప్రేమ ఉండకూడదా? నాపై ఆప్యాయత, అనురాగం ఉండకూడదా? మా ఇంట్లోనే చూసుకుంటే మా అబ్బాయికి సూర్య అంటే చాలా ఇష్టం. అంతమాత్రాన వాడి ఫంక్షన్ కు నేను వెళ్లకూడదా, వాడితో కలిసి ఉండకూడదా, వాడితో కలిసి భోంచేయకూడదా? చిత్ర పరిశ్రమలో హీరోలు ఎవరికి వారే గిరి గీసుకుని ఉన్న రోజులు గతంలో నిజంగా ఉన్నాయి. అది షూటింగుల వరకే. కానీ, అభిమానులు హీరోల మధ్య నిజంగానే సఖ్యత లేదనుకుని కొట్టుకుచచ్చేవాళ్లు,



వాల్ పోస్టర్లు చించేసేవాళ్లు. నెల్లూరులో మా కజిన్స్ ఉండేవాళ్లు. వాళ్లిద్దరూ సొంత అన్నదమ్ములు. కానీ ఒకరు రామారావు గారిని, మరొకరు నాగేశ్వరరావు గారిని అభిమానించే వాళ్లు. వాళ్లిద్దరూ ఒకరోజు రక్తం వచ్చేలా కొట్టుకున్నారు. అప్పుడు నేను చిన్నపిల్లవాడ్ని. సినిమా వాళ్లు బాగానే ఉంటారు కానీ, అభిమానులు కొట్టుకుచస్తారని అర్థమైంది. నేను హీరోని అయ్యాక హీరోల మధ్య సఖ్యత, సుహృద్భావ వాతావరణం ఉండాలనే ఆలోచన బలంగా ఏర్పడడానికి ఆ ఘటన ఒక కారణం.

# తండేల్.. ఓ అద్భుతమన్న దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు

చాలా రోజుల తర్వాత అద్భుతమైన ప్రేమకథ చూశానన్న దర్శక దిగ్గజం నాగ చైతన్య, సాయి పల్లవి




పోటీపడి నటించారని మెచ్చుకుంటూ ట్వీట్

థాంక్స్ చెబుతూ రీట్వీట్ చేసిన చైతూనాగ చైతన్య కొత్త సినిమా 'తండేల్' అద్భుతంగా ఉందని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు ప్రశంసించారు. చాలా రోజుల తర్వాత అద్భుతమైన ప్రేమకథ చూశానని ప్రశంసలు కురిపించారు. 'చాలా రోజులకు తండేల్ వంటి అద్భుతమైన ప్రేమకథ చూశా. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీ పడి నటించారు. కథ.. దాని నేపథ్యం సాహసోపేతమే. షాట్ మేకింగ్‌పై దర్శకుడి శ్రద్ధ బాగుంది. గీతా ఆర్ట్స్‌కు అభినందనలు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఒక దర్శకుడి సినిమా..!' అంటూ ట్వీట్ చేశారు. రాఘవేంద్రరావు ప్రశంసలపై చైతూ స్పందిస్తూ.. 'మీ నుంచి ప్రశంసలు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. థాంక్యూ సో మచ్ సర్' అంటూ రీట్వీట్ చేశారు.రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందించిన 'తండేల్' సినిమాతో చాలా రోజులకు నాగ చైతన్య హిట్ కొట్టిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్వయంగా చైతూనే వెల్లడించారు. హిట్ అనే మాట విని చాలా రోజులు అవుతోందని మీడియా ముందు వ్యాఖ్యానించారు. తండేల్ కథ విషయానికి వస్తే..

శ్రీకాకుళం జిల్లాకు చెందిన మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లి పాకిస్థాన్ నేవీకి చిక్కుతారు. ఆపై రెండేళ్ల పాటు పాక్ జైలులో శిక్ష అనుభవించడం, ఈ సందర్భంగా ఆయా మత్స్యకారుల కుటుంబాలలో చోటుచేసుకునే సంఘటనల ఆధారంగా కథ సాగుతుంది. తోటి మత్స్యకారులను ముందుండి నడిపించే తండేల్ గా రాజు పాత్రలో నాగ చైతన్య అద్భుతంగా నటించారు. రాజు ప్రేయసి సత్య పాత్రలో సాయి పల్లవి జీవించారు. కొన్ని సన్నివేశాలలో థియేటర్లలోని ప్రేక్షకులు కన్నీరు పెట్టుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# తెలుగులో రిలీజ్‌కి రెడీ



థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్ ఫుల్ ఫైట్‌లతో జూలియస్ ఓనా దర్శకత్వం వహించిన చిత్రం 'కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్'. ఇది 'ఎంసియు' నుంచి వస్తున్న 6వ భాగం. హ్యారీసన్ ఫోర్డ్ పోషించిన రెడ్ హల్క్ పాత్ర ప్రేక్షకుల్ని విశేషంగా అలరించడంతో, ఆయన ఈ సినిమాలో ఏమీ చేయబోతున్నారోననే ఆసక్తి అందరిలోనూ ఉంది. ఈ సినిమా ఈనెల 14న ఇంగ్లీష్, హిందీ, తమిళంతో పాటు తెలుగులోనూ విడుదల కానుంది. ఈ సినిమా విడుదల సందర్భంగా హ్యారీసన్ ఫోర్డ్ మాట్లాడుతూ, 'మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో అడుగు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో నా పాత్ర చాలా పవర్‌ఫుల్ డైనమిక్స్‌తో ఉంటుంది. ముఖ్యంగా రాజకీయ కుట్రలో ఇరుక్కున్నప్పుడు తదుపరి నా లక్ష్యం ఏమిటనేది చాలా ఆసక్తి కరంగా ఉంటుంది. ఇందులో ఉన్న పొలిటికల్ థ్రిల్లర్ అంశం అందర్నీ అలరిస్తుంది. అలాగే కొన్ని అద్భుతమైన విషయాలూ ఉన్నాయి. బలమైన, భావోద్వేగ కథ కూడా ఉంది' అని తెలిపారు.

# 'రాబిన్‌హుడ్'లో దేవదత్త



నితిన్, శ్రీలీల జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాను వెంకీ కుడుముల తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, దేవదత్తా స్వామి పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. అందుకు సంబంధించిన పోస్టరును చిత్రబృందం విడుదలచేసింది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 20న విడుదల కావాల్సి ఉంది. పలు కారణాల వల్ల వాయిదా పడి మార్చి 28న థియేటర్లలోకి రానుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - కాంగ్రెస్ పార్టీ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 9 (సూర్య టుడే):
చండూర్ మున్సిపాలిటీ ఎన్విరాల్మెంట్ ఇంజినీర్ అరవింద్ రెడ్డి రిసిప్షన్ వేడుకలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, గండూరి జనార్ధన్, అందిర్కా రాజశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చండూర్ ఫిబ్రవరి 9 (సూర్య టుడే): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం,సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం 92వ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన సర్వేల్ వాలీబాల్ ఛాంపియన్షిప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## ఓసి కమ్యూనిటీ హాల్ లో మెగా జాబ్ మేళా



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 9
ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలతో మున్సిపల్ మాజీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు ఆధ్వర్యంలో ఆదివారం నాడు మెగా జాబ్ మేళా నిర్వహించారు. సెన్యర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధుల సమక్షంలో ఫ్యాక్స్ కాన్ కంపెనీ వారితో మెగా జాబు మేళాను మాజీ చైర్మెన్ కప్పరి స్రవంతి చందు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ పక్కన ఓసి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. పెద్ద ఎత్తున యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నీలం శ్వేతా బాలు,కంపెనీ ప్రతినిధులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

న్యూమార్క్:జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియా దుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సుల్లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

# ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**లిక్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించిన కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.**



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 9 శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరకంగా ఆరోగ్యంగా ఉంచడానికి దోహదపడ ్తాయని అన్నారు. గవర్నమెంట్ 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు కొనసాగుతాయని గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 20,000, రెండవ బహుమతి 15,000, మూడో బహుమతి 10,000, నాలుగో బహుమతి 5000, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 2222, బెస్ట్ బ్యాట్మెన్ 1555, బెస్ట్ బౌలర్ 1555 అందజేయబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గు%శీ%డేమోని జయమ్మ , మంచల్ మండల్ పిఏసిఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషయ్య ,సెక్రటరీ రమేష్ ముదిరాజ్, మంచాల మండల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శిల్ప,
డైరెక్టర్ వెంకటేష్,మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్ గౌడ్,రమాకాంత్ రెడ్డి, అనంగల యాదయ్య, మండల నాయకులు నరేందర్ రెడ్డి, చీమల జంగయ్య, బుగ్గ రాములు, చంద్రయ్య, మాసయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, బుగ్గరాములు , లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్ ,సురేష్, కుమార్, రాజు గౌడ్, మంతని శివ, తావిటి యాదగిరి, గోపాల్ ముది రాజ్ , శంకర్ ముదిరాజ్ ,జిలమోని శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, మంచాల మండల ప్రెసిడెంట్ రాఘవ కురుమ, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్ ముదిరాజ్, రావుల నాగరాజు, ప్రభాకర్. కిషోర్, శివకుమార్, టిల్లు మధు,బురాన్, వంశీ, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




చింతపల్లి. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 9 గత 25 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో 2000 - 2001 బ్యాచ్ కి చెందినటువంటి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్మేడ్ లో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం నాడు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఏర్పాటు చేసినటువంటి వేదికపై వారి పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అదేవిధంగా ఒక్కొక్కరు ఒక్కొక్క వారు ఎంచుకున్న స్థాయిలో ఎదగడం చూసి ఆ విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు ఎంతో గర్వపడ్డారు. అనంతరం స్టేజిపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు మరిన్ని సేవలు అందించేందుకు తామందరం ముందుండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పాటాలు బోధించిన అధ్యాపకులకు శాలువాలతో సన్మానించి ఘనంగా గురువుల ఆశీర్వాదాన్ని అందుకని, వారికి జ్ఞాపిక మెమొంటోలను అందజేశారు. చిన్ననాటి మిత్రులందరు ఒకే స్టేజిపై కలవడంతో వారందరూ కలిసి ఎంతో సంతోషంగా ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని అభినందించుకున్నారు. భవిష్యత్తులో మేము చదువుకున్న పాఠశాలకు మరిన్ని సేవలందిస్తామని ప్రతి ఒక్కరు పేర్కొన్నారు. అందరూ కలిసి సామూహిక వనభోజనాన్ని కలిసి భుజించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ కి పాఠాలు బోధించిన అధ్యాపక బృందం లక్ష్మణరావు, బ్రహ్మచారి, దశరథ, సత్యనారాయణ, జీవిత, శోభారాణి, రాగ్య నాయక్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, పూర్వ విద్యార్థులు చిక్కడు వెంకటేష్, అయోధ్య,జంగయ్య,( శీరాములు,గిరి,శ్రీను,కిషన్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజ ప్రభుత్వ పనులు ప్రారంభమయ్యాయి

**మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా**
**ఎమ్మెల్యే నిధుల ద్వారా 8 లక్షల సిసి రోడ్ పనులు ప్రారంభం.**



కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 09)
కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా అన్నారు. ఆదివారం గూడూర్ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ. 8 లక్షలతో సిసి రోడ్డు పనులను మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి మునుపెన్నడు జరగలేదని గెలిచిన 14 నెలలోనే షాద్ నగర్ నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చారు. జరుగుతున్న అభివృద్ధి ఎంతో శుభసూచకమని ఆయన సంతోషం వ్యక్తపరిచారు
ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సందీప్,గ్రామ కార్యదర్శి దీపిక,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాచారం రాజు, ఉపాధ్యక్షులు మోడీ శేఖర్,గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లావణ్య,ఉపాధ్యక్షురాలు మంజుల,మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, నాయకులు మైలారం పెద్ద జంగయ్య, హోటల్ చంద్రయ్య,మైలారం యాదయ్య, మాధవరెడ్డి, మైలారం రవి,గుండు కుమార్, చిన్న యాదయ్య,కే దయాకర్, లక్ష్మయ్య,అశోక్,కృష్ణ, వెంకటరెడ్డి,మైలారం విశాల్, రాములు,భాస్కర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.